కీసరలో నేడు బొడ్రాయికి అభిషేకం

కీసర, అక్టోబర్ 22: కీసరలోని బొడ్రాయి వద్ద అభిషేకాన్ని నిర్వహించనున్నారు. ఈనెల 27న కీసరలో బోనాల పండుగను పురస్కరించుకొని 23న ఉదయం 7.30 గంటలకు బొడ్రాయి వద్ద బ్రహ్మణుల చేత ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించనున్నారు.

యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

మల్కాజిగిరి, అక్టోబర్ 22: యువతని వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదైన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం...మౌలాలి ఏపీఐఐసీ కాలనీకి చెందినప్రశాంతి ప్రైవేటుగా ఛానల్‌తో పాటు ప్రైవేటు దవాఖానను నడుపుతుంది. మూడు సంవత్సరాల క్రితం మామిడాల కనకరాజు అలియస్ నీరజ్ అనే వ్యక్తి తన వద్దకు వచ్చి తనను ఒక వ్యక్తి మోసం చేశాడని తెలిపాడు.సమస్యను పరిష్కరించడానికి ప్రశాంతి ఒక వ్యక్తిని పరిచయం చేసింది. అయితే ఆ వ్యక్తి సమస్యను పరిష్కరించలేదు. తన సమస్యనుప్రశాంతి పరిష్కరించలేదని ఆమెను మానసికంగా వేధిస్తున్నాడు. ఇతని వేధింపులు భరించలేక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువత అధైర్య పడొద్దు

శామీర్‌పేట,అక్టోబరు 22: యువత అధైర్య పడవద్దని, చిన్న చిన్న విషయాలకు విపరీత నిర్ణయాలు తీసుకోవద్దని నేషనల్ యాంటీ క్రైమ్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి, సామాజిక కార్యకర్త మంచి నీళ్ల లక్ష్మణ్ సూచించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఎంతో భవిష్యత్ ఉన్నత యువతీయువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు.మజీద్‌పూర్‌కు చెందిన వినయ్‌రాజ్ ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.ఎంతో భవిష్యత్ ఉన్న యువకుడు ఆత్మహత్య చేసుకొని తల్లిదండ్రులకు తీరని శోకం మిగల్చాడన్నారు. రుణయాప్‌లజోలికి యువత వెళ్లొద్దన్నారు.

మానవ హక్కుల పరిరక్షణే ప్రాథమిక బాధ్యత

నేరేడ్‌మెట్,అక్టోబర్22: మానవ హక్కుల పరిరక్షణే ముఖ్య ఉద్దేశ్యమని హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మొమిన్‌భాష అన్నారు. మంగళవారం రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియామకం పత్రం అందుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఫౌండర్ ప్రెసిడెంట్ అయ్యప్ప, చైర్మన్ రాజు, కమిటీ మెంబర్స్, సెక్రటరినారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉప్పల్ డివిజన్ పరిధి జెర్సీ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

చెత్త శుద్ధి ఏదీ.?

రామంతాపూర్, అక్టోబర్ 22: ఉప్పల్ డివిజన్ పరిధిలోని జెర్సీ రోడ్డులో కుప్పలుతెప్పలుగా చెత్త పేరుకుపోయినా శానిటేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రస్తుతం అక్కడి చెత్త పశువులకు దానా మారిపోయింది. ప్రతిరోజూ రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని బాటసారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

భవనంపై నుంచి పడి యువతి మృతి

రామంతాపూర్,అక్టోబర్ 22: భవనంపై నుంచి కింద పడి యువతి మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ నార్త్ లాలాగూడకు చెందిన రమేశ్ కుమార్తె హరిత (24) రామంతాపూర్ రోడ్డులోని డీఎస్ఎల్ మాల్ లోని క్లెయింట్ సర్వీస్ సొల్యూషన్ 9వ ఫ్లోర్‌లో కస్టమర్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్‌గా గత ఏడాది కాలంగా పనిచేస్తుంది. సోమవారం విధులకు హాజరైంది. మంగళవారం ఉదయం రెండు గంటల ప్రాంతంలో భవనంపై నుంచి కింద పడినట్లు కార్యాలయం టీంలీడర్ నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే వారు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హరిత (ఫైల్)

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న సిబ్బంది

నేరేడ్‌మెట్, అక్టోబర్ 22: నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజు హెచ్చరించారు. మంగళవారం నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ డిబిఆర్ ఎన్‌క్లేవ్‌లో నిర్మాణాలు స్వెట్ బాక్స్ , జిమ్, మమత ఏజెన్సీల షెడ్డు నిర్మాణాలను కూల్చివేశారు.

ఉచితంగా గంగ నీరు పంపిణీ

కీసర,అక్టోబర్ 22: కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి గంగోత్రి నుంచి తపాల శాఖ ద్వారా గంగానది నీటిని పంపిస్తుంది. ఇందులో భాగంగా కీసర తపాల కార్యాలయానికి మంగళవారం గంగానది నీరు వచ్చింది.బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్లా వెంకట్‌రెడ్డి స్థానికులకు ఉచితంగా గంగా నది నీటిని పంపిణీ చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట, అక్టోబరు 22 : మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామానికి చెందిన రజనికి సీఎం సహాయ నిధి నుంచి ఆమెకు రూ.42వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును మంగళవారం మాజీ మంత్రి ,ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంజీవయాదవ్, మూడుచింతపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేశ్ గౌడ్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరం ప్రారంభం

బోడుప్పల్: బోడుప్పల్ 28వ డివిజన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన జాతీయ క్షయనిర్మూలన వైద్యశిబిరాన్ని మేయర్ అజయ్‌యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఆరోగ్యపరీక్షలు మేయర్ అజయ్‌యాదవ్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు.మేయర్ వెంట కమిషనర్ రామలింగం,కార్పొరేటర్ నర్సింహ తదితరులు ఉన్నారు

UK COLLEGE OF EDUCATION
(Recognized by NCTE & Affiliated to Osmania University)
Godumakunta, Keesara (M), Medchal Dist – 501301, Ph No.7207029126
Notification for B.Ed Management (Category 'B') Admissions 2024-2026 Batch.
Applications are invited from eligible and qualified candidates for admission into two years B.Ed course for the academic year 2024-2026.
Intake under 'B' category – 25 seats
Admissions will be closed by 25.10.2024
Cost of Application form: Rs.500/-
Admissions are in progress
Contact the following Nos:
9849099035(Management), 9848281613 (Principal), 9177900907(Office Admin.)

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేలా చర్యలు

ఉప్పల్, అక్టోబర్ 22 : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు, పలు ప్రాంతాల్లో సమస్యలను మంగళవారంపరిశీలించారు. నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, నాచారం సీఐ రుద్విర్‌కుమార్, కాప్రా ఈఈ నాగేందర్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణకు చేపట్టాల్సిన అంశాలు, సమస్యల పరిష్కారానికి ప్రణాళికలపై చర్చించారు. నాచారంలో స్కూల్ బస్సులు, పెట్రోల్ ట్యాంకర్లు, గ్యాస్ లారీలు, తదితర వాహనాలతో రద్దీ ఎక్కువగా ఉంటుందని, హబ్సిగూడ జంక్షన్ ప్రాంతంలో ఫ్రీలెఫ్ట్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని స్థానికులు తెలిపారు. హబ్సిగూడ సిగ్నల్ ప్రాంతంలో రోడ్డును విస్తరించాలని ఎమ్మెల్యేను, అధికారులను కోరారు. యూటర్న్ సమస్యలతో కాలనీలకు వెళ్లే ప్రజలు రాంగ్‌రూట్లో ప్రయాణిస్తున్నారని, వాటిపై తగిన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, ముత్యం రెడ్డి, విఠల్‌యాదవ్, బుచ్చన్న, శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్‌కుమార్, చంద్రశేఖర్, బాల్‌రెడ్డి, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

అధికారులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటన

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నాచారం హెచ్ఎంటీనగర్‌లోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని వేదపండితులచే ఆశీర్వాచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, కోటేశ్వర్‌రావు, యాదగిరిరెడ్డి, విఠల్, బుచ్చన్న, మార య్య, నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

UK COLLEGE OF EDUCATION
Godumakunta (V), Keesara (M), Medchal-Malkajgiri Dist – 501301, Telangana. Ph # 7207029126
B.Ed SPOT ADMISSION
Students with Degree, B.E/B.Tech & Ed-Cet 2023 qualified can attend for spot admission with all original certificates on 30-10-2024 at 10 AM in our college premises. The following is the list of Non-reported candidates, whose admission will be treated as cancelled if they fail to report on or before 29-10-2024 by 4PM.

S.No	RANK	H.T.No	NAME	METHO DOLOGY	CATEGORY	ALLOTTED CATEGORY
1	19364	2415102812	MANEDA SAROJA	BIOLOGICAL SCIENCES	SC	REG_BCB_OU_GEN
2	19720	2426008186	NALARI DEEPIKA	BIOLOGICAL SCIENCES	SC	REG_SC_OU_FEMALE
3	19925	2425104085	MACHA AKHILA	BIOLOGICAL SCIENCES	SC	REG_SC_OU_GEN
4	20332	2415706078	BOLLAM ANUSHA	BIOLOGICAL SCIENCES	BC-D	REG_BCD_UNR_FEMALE
5	21555	2415111413	GUNEGARI UMA	BIOLOGICAL SCIENCES	BC-B	REG_BCD_OU_FEMALE
6	1561	2415111268	K BHASKER	MATHEMATICS	BC-B	REG_OPEN_OU_GEN
7	21103	2415102845	KANDULA MANASA	MATHEMATICS	BC-D	REG_BCD_OU_GEN

FEW MANAGEMENT SEATS ARE AVAILABLE
Contact: 9849099035, 9848281613, 9177900907

సైనిక్‌పురిలో జోనల్ కమిషనర్ పర్యటన

అధికారులకు సూచనలు చేస్తున్న జడ్సీ హేమంత్ కేశవ్‌పాటిల్

కాప్రా, అక్టోబర్ 22: కాప్రాడివిజన్ సైనిక్‌పురిలో జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మంగళవారం పర్యటించారు. ఈ సెక్టార్ పార్కు వెనుక వైపునుంచి కాప్రా చెరువు వరకు స్టార్మ్‌వాటర్ డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, కాప్రాచెరువులోకి వర్షనీరు వచ్చేందుకు దోహదపడ్తుందని జడ్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ జగన్, ఈఈ నాగేందర్, డీఈఈ బాలకృష్ణ, ఏఈ సూరజ్, శానిటరీ ఇన్స్పెక్టర్ సుదర్శన్, కాప్రాలేక్ రివైవల్ గ్రూప్ ప్రతినిధి మనోజ్ఞరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

అయ్యర్ బస్తీలో మొక్క నాటుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 22: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడంలో అందరు భాగస్వాములు కావాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అయ్యర్ బస్తీలో కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నరసింహ, నరేందర్, స్వామి, శ్రీధర్, నరసింహులు, సారథి, చంద్రశేఖర్, అరుణ, శ్రీలక్ష్మి, సురేఖ, విశాలి, ప్రశాంతి, మల్లేష్ గౌడ్, శరణ్‌గిరి, యాదగిరి గౌడ్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

ఘట్‌కేసర్,అక్టోబర్22: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ఎన్‌టీపీసీ చౌరస్తా వద్ద రోడ్డు విస్తరణ పనులను చైర్మన్ కొండల్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు.మున్సిపాలిటీ నిధులు రూ.30 లక్షలతో ఈ రోడ్డును ఘనాపూర్‌లోని ఎన్‌టీసీసీ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డుకు రెండు వైపుల విస్తరణ పనులు పూర్తి చేసి తిరిగి బీటీ రోడ్డును నిర్మిస్తారని చైర్మన్ వివరించారు.ఈ ప్రాంతానికి కాలనీలు పెరిగి రోడ్డు పై తిరిగే వాహనాలు అధికం అయ్యాయని, దీంతో రోడ్డు విస్తరణ చేసి బీటీ రోడ్డు నిర్మించాలని మున్సిపాలిటీ నిర్ణయించిందని తెలిపారు.స్థానిక ప్రజలు,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి గుంతలో పడి యువకుడి మృతి

మేడ్చల్, అక్టోబరు 22 : నీటి గుంతలో పడి యువకుడు మృతిచెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కండ్లకోయలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలో ఉన్న ప్రతాప్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మహేశ్(22) పని చేస్తున్నాడు. మంగళవా రం అతడు మద్యం తాగి క్షేత్రంలో తిరుగుతున్నాడు. ప్రమాదవశాత్తు వ్యవసాయ క్షేత్రంలో ఉన్న నీటి కుంటలో పడి మృతి చెందాడు. కానీ మృతదేహం లభించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, ఎన్‌డీఆర్ ఎఫ్ బృందం సహాయంతో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే రాత్రి వరకు మృతదేహం లభించలేదు.

రోడ్డు నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేయిస్తా

కాప్రా, అక్టోబర్ 22: చర్లపల్లి డివిజన్ చక్రీపురం రోడ్డునంబర్ 1 పరిధిలో పెండింగ్‌లో ఉన్న 170 మీటర్ల రోడ్డు పనులను త్వరలో పూర్తి చేయిస్తానని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని చక్రిపురంలో ఆమె జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం డీఈఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, మేడ్చల్ మల్కాజిగిరి మార్కెట్ డైరెక్టర్ బాల్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గోపాల్ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

చక్రీపురంలో పర్యటించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్,కాలనీవాసులు

కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్షలు

మల్కాజిగిరి సర్కిల్ ప్రశాంత్‌నగర్‌లోని ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి వచ్చిన దివ్యాగ అభ్యర్థినిని ట్రైసైకిల్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది

కీసర, అక్టోబర్ 22: మండల పరిధిలోని చీర్యాల్‌లోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని రాచకొండ సీపీ సుధీర్‌బాబు సీఐ వెంకటయ్యలతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు.ప్రతి సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 936 మంది విద్యార్థులకు గాను 488 మంది పరీక్షకు హాజరయ్యారు.

● **మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ ప్రశాంత్‌నగర్‌లోని ఫ్రోబెల్స్ గార్డన్ హైస్కూల్‌లో రెండు గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేకంగా ట్రై సైకిళ్లతో పాటు సహాయకులను ఏర్పాటు చేశారు. ఫ్రోబెల్స్ గార్డన్ హైస్కూల్‌లోని రెండు పరీక్ష కేంద్రాలలో 1394మంది విద్యార్థులకు గాను 946మంది పరీక్షలు రాసారు. పరీక్ష కేంద్రాల వద్ద స్థానిక ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,అదనపు పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

కీసర: గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

పీర్జాదిగూడ, అక్టోబరు 22 : వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం...బోడుప్పల్ ఎన్ఐఎన్ కాలనీలో నివాసం ఉండే చెందిన బసిరి కవిత, సంతోష్ దంపతులు కాపురంలో కలతలు చెలరేగాయి. నాలుగు నెలల కింద భర్త ఇంటి నుంచి వెళ్లిపోయి భార్యకు దూరంగా ఉంటున్నాడు. కవిత తన భర్తకు ఫోన్ చేసి, కలిసి ఉందామని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో ఆమె మానసికంగా కృంగిపోయింది. ఈనెల 20న ఓయో హోటల్‌కు వచ్చి రూం తీసుకొని, ఉరేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు సంతోష్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్ తరలించారు.

బీటెక్ విద్యార్థి..

మేడ్చల్: బీటెక్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రాంతంలోని కావేరమ్మపేటకు చెందిన చేటమోని నర్సింహులు యాదవ్ కుమారుడు సిద్ధయాదవ్(20) మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో ఉన్న మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. మేడ్చల్ పట్టణంలోని వీఐపీ డీలక్స్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ కళాశాలకు వెళ్లి వస్తున్నాడు. కొద్ది రోజులుగా సిద్ధు మానసిక ఒత్తిడికి గురవుతున్నాడు. దసరా సెలవులకు స్వగ్రామానికి వెళ్లిన అతడు సోమవారం తిరిగి మేడ్చల్‌కు చేరుకున్నాడు. మంగళవారం కళాశాలకు వెళ్లలేదు. హాస్టల్‌లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. మృతికి కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

ఉప్పల్, అక్టోబర్ 22: కొంత కాలంగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నామని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్, న్యూ నర్సింహనగర్, ఓల్డ్ మీర్‌పేట్ కాలనీవాసులు కార్పొరేటర్ జి. ప్రభుదాస్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంగళవారం మల్లాపూర్ ఏఈ నాగరాజుతో సమావేశం ఏర్పాటు చేసి కాలనీలలో త్రీఫేజ్ సరఫరాతో పాటు నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలను తొలగించాలని కోరారు. త్వరలోనే సమస్యను పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఏఈ కార్పొరేటర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మధు, అంజి. నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఏఈతో సమావేశంలో మాట్లాతున్న కార్పొరేటర్ ప్రభుదాస్



ఎంజే కాలనీలో పార్కు అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్

పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి, అక్టోబర్ 22: పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఎంజే కాలనీలో పార్కు అభివృద్ధిపనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌చౌదరి, శంతారామ్, సాయిబాబా, శివగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు సర్టిఫికెట్ల పంపిణీ

యువకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సీఐ

ఉప్పల్, అక్టోబర్ 22 : నాచారంలో ఎస్ఎస్‌యువసేన, మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్ల పంపిణీ నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం నాచారం సీఐ రుద్విర్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా రక్తదానం చేసిన యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లోకేందర్‌రెడ్డి, రమాకాంత్, రమేష్, సునీల్‌బాబు, కృష్ణకిశోర్, శ్రీధర్, సాయిప్రసాద్‌రెడ్డి, విజయకుమార్, శ్రీధర్, శివ, మహేష్‌రెడ్డి, శ్రీకాంత్, సాత్విక్‌రెడ్డి, శ్రీతన్‌రెడ్డి, నవీన్, సందీప్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

పీర్జాదూడ,అక్టోబర్ 22: రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ అమర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మేయర్, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్‌తో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న రోడ్ల పెండింగ్ పనులపై చర్చించి పీర్జాదిగూడ నుంచి పర్వతాపూర్ వరకు జరుగుతున్న నాలుగులైన్ల రోడ్డు విస్తరణ పనులను త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ త్రిశేశ్వర్‌రావు, కార్పొరేటర్ భీమ్‌రెడ్డి నవీన్‌రెడ్డి, హెచ్ఎండీఏ, హెచ్ఎండబ్ల్యూస్ అధికారులు పాల్గొన్నారు.

డీఏ, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

మేడ్చల్, అక్టోబరు 22 : పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు మంగళవారం తపస్ ఆధ్వర్యంలో మేడ్చల్‌లో ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. డీఏ, పీఆర్‌సీతో పాటు పెండింగ్‌లో ఉన్న అనేక రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

రూ. 10లక్షలతో ప్రగతి పనులు ప్రారంభం

జవహర్‌నగర్, అక్టోబర్ 22: జవహర్‌నగర్ ప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్నామని మేయర్ శాంతి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ 6వ డివిజన్ కార్పొరేటర్ పల్లపు రవి ఆధ్వర్యంలో బీజేఆర్‌నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 10లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌రాజ్, కాలనీవాసులు పల్లపు ఉపేంద్ర, కళావతి, రవీందర్‌గౌడ్, రామస్వామి, శ్రీను, పౌలు, ప్రశాంత్, వెంకన్న, శంకర్, సత్తమ్మ, హేమలత, జయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.